మనం
కడప | అన్నమయ్య

అన్నదాత సుఖీభవ మూడో విడత కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు





# దేశ నిర్మాణంలో పట్టభద్రులు కీలక భూమిక పోషించాలి

**యోగివేమన విశ్వవిద్యాల చాన్సలర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్**
**ఘనంగా యోగివేమన విశ్వవిద్యాలయ 11,12,13,14 వ స్నాతకోత్సవ వేడుకలు**
**176 మంది ప్రతిభావంతులకు బంగారు పతకాలు**
**70మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లు ప్రదానం**
**లి 1,194 పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టాలు, 11,664 డిగ్రీ పట్టాల ప్రదానం**

కడప మార్చి 13(మనం న్యూస్)
పట్టభద్రులు సమాజాభివృద్ధి, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని విశ్వవిద్యాలయ కులపతి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉద్బోధించారు. శుక్రవారం తిరుపతి బైపాస్ రోడ్డు లోని పాలెం పల్లె దగ్గర ఉన్న డి ఎస్ ఆర్ పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు యోగి వేమన యూనివర్సిటీ 11,12,13,14 వ స్నాతకోత్సవం వేడుకల్లో గౌ. ఛాన్సలర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో డిగ్రీ పట్టాల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఏరో స్పేస్ ప్రముఖ శాస్త్రవేత్త డా. కోట హరినారాయణ, హోనరిస్ కాజా గౌరవ డాక్టరేట్ స్వీకరించిన డా. శేఖర్ సి. మాండే గారు హాజరు కాగా యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రో.బెల్లం కొండ రాజశేఖర్,యోగి వేమన యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ పద్మ , ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తి , డీన్లు పాలకమండలి సభ్యులు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,జాయింట్ కలెక్టర్ నిధి మీనా,రాజంపేట సబ్ కలెక్టర్ భావన,ఇతర జిల్లా అధికారులు స్నాతకోత్సవానికి హాజరయ్యారు.
ముందుగా ఏరో స్పేస్ శాస్త్రవేత్త సలహాదారు డా.కోటా హరినారాయణ కు యోగివేమన విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ లను గౌ.ఛాన్సలర్ మరియు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు.అనంతరం వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ చూపిన 176 మంది విద్యార్థులకు గౌ.ఛాన్సలర్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బంగారు పతకాలు అందజేశారు.70 మంది విద్యార్థులకు డాక్టరేట్ ల ప్రదానం చేశారు.2021, 2022, 2023, 2024 సంవత్సరాల్లో గ్రాడ్యుయేట్స్,పీజీ గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసుకున్న 1,194 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం జరిగింది.మరో 11,664 మంది డిగ్రీ విద్యార్థులు కాన్వకేషన్ ద్వారా వారి డిగ్రీలకు అర్హత పొందారు.
ఈ సందర్భంగారాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.... కడప జిల్లా గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని తెలిపారు. ప్రముఖ తత్వవేత్తలు, కవులు, మేధావులు, స్వాతంత్ర్య సమరయోధుల పుట్టినిల్లు అయిన ఈ జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేవుని కడప, పెద్ద దర్గా మరియు సెయింట్ మేరీస్ కేథడ్రల్ వంటి పవిత్ర క్షేత్రాలు మత సామరస్యతలో ఈ ప్రాంత ప్రత్యేకతను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రఖ్యాత కవి, తత్వవేత్త మరియు సామాజిక సంస్కర్త యోగి వేమన పేరుతో స్థాపించబడిన యోగి వేమన విశ్వవిద్యాలయం విద్యా అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఉన్నత విద్యా రంగంలో ఇటీవల అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) విద్యా వ్యవస్థలో సంస్కరణలకు దారితీసిందని చెప్పారు. విద్యార్థులను మరింత నైపుణ్యాలతో, సృజనాత్మకతతో, పోటీ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం ఈ విధాన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఉన్నత విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఉన్నత విద్య కోసం ?1,39,289.48 కోట్ల బడ్జెట్ కేటాయించగా, అందులో ?55,727.22 కోట్లను ఉన్నత విద్యాభివృద్ధికి వినియోగించనున్నట్లు చెప్పారు. మానవ మూలధనం, డిజిటల్ లెర్నింగ్ ,నైపుణ్యాభివృద్ధి వంటి ముఖ్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. భవిష్యత్తు కోసం అవసరమైన నైపుణ్యాలు, ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్ మానవాళి అభివృద్ధి, సమగ్ర వృద్ధి, భూమి సంరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చిందన్నారు. కృత్రిమ మేధస్సు అభివృద్ధి జీవితంలోని అనేక రంగాల్లో మార్పులకు దారి తీస్తుందని, అయితే మానవ విలువలు మరియు అనుభూతి కూడా సమానంగా ముఖ్యమని చెప్పారు.
గత రెండు దశాబ్దాలుగా యోగి వేమన విశ్వవిద్యాలయం సాధించిన పురోగతి ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. సమాజం, పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠ్య ప్రణాళికలు మరియు బోధనా విధానాలను నవీకరిస్తూ విద్యార్థులకు జ్ఞానం మాత్రమే కాకుండా దానిని సమాజ ప్రయోజనాలకు ఉపయోగించే సామర్థ్యాన్ని కల్పించాలని విశ్వవిద్యాలయం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా పలు కోర్సులలో ప్రతిభను చాటి పసిడి పతకాలు, డాక్టరేట్లు, డిగ్రీలు అందుకున్న విద్యార్థులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పట్టభద్రులు తమ జీవితంలో ఎంచుకున్న రంగాల్లో నిబద్ధతతో, కష్టపడి పనిచేస్తూ విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.మీరు పొందిన డిగ్రీల నిజమైన విలువ మీరు మంచి మనుషులుగా, జ్ఞానవంతమైన పౌరులుగా ఎదిగినప్పుడు మాత్రమే ఉంటుందని తెలిపారు. కవి యోగి వేమన చెప్పినట్లుగా కృషి మరియు సాధన ద్వారానే విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా హోనరిస్ కాజా గౌరవ డాక్టరేట్ స్వీకరించిన డా. కోట హరినారాయణ మాట్లాడుతూ వివిధ కోర్సుల్లో బంగారు పతకాలు మరియు డిగ్రీలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం సరైన స్థానాన్ని పొందాలంటే, విద్యార్థులు అధ్యాపకులు వినూత్న ఆలోచన చేయాలన్నారు. ఉత్పత్తి, సంశ్లేషణ,అభివృద్ధి నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలి. విద్యార్థులు విశ్లేషణాత్మక దృక్పథాన్ని అలవర్చుకోవాల న్నారు. సృజనాత్మకత చేసే పనిని సులువుగా మారుస్తుందని తెలిపారు.
నిన్నటి పద్ధతులను ఉపయోగించి మనం మెరుగైన రేపటిని నిర్మించలేమన్నారు. నేటి ప్రపంచ మార్కెట్‌లో రాణించాలంటే సృజనాత్మకతను వినియోగించుకోవడం మార్కెట్ అవసరాలను గుర్తించి సిద్ధం కావాలన్నారు. నేడు మనకు అనేక ఇంజనీరింగ్ విభాగాలు ఉన్నప్పటికీ "ఇన్నోవేషన్ ఇంజనీరింగ్" అవసరమన్నారు.
ఇంజనీరింగ్, శాస్త్రాల మధ్య సరిహద్దులు కనుమరుగ య్యాయని తెలిపారు. జీవితాంతం నేర్చుకోవడం, స్వీకరించగలగడం నాయకత్వం ముఖ్య లక్షణాలు తెలిపారు. ఇంజనీర్లు ప్రకృతి నుండి నేర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది, ఉత్పత్తులను దిగువ నుండి తయారు చేయాలి. నానో టెక్నాలజీ, బయో టెక్నాలజీ, కాగ్నిటివ్ సైన్సెస్‌తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలు కొత్త ఆవిష్కరణలు, కొత్త ఉత్పత్తులను సంశ్లేషణ చేయడానికి పునాధులన్నారు. భారతదేశం మరోసారి అవకాశాల భూమిగా మారిందని, కృషి, పరిశోధన నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆవిష్కరణ, వ్యవస్థాపకతతో పాటు నైతికత, నీతి, మానవ లక్ష్యం పట్ల స్పృహతో, 21వ శతాబ్దపు నవ భారతదేశాన్ని సృష్టిద్దామని దిశ నిర్దేశం చేశారు.మీరు విశాల ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారని కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలన్నారు. గుర్తుంచుకోవాలన్నారు. యోగి వేమన సరళత, సత్యం సేవ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లండి. వినయం,బాధ్యతతో సమాజానికి తోడ్పడండి. ధైర్యంతో కొత్త ఆవిష్కరణలు చేయండి, కానీ కరుణను ఎప్పుడూ కోల్పోకండి అన్నారు. దేశం మిమ్మల్ని నిపుణులుగా మాత్రమే కాకుండా, పురోగతి న్యాయం , జ్యోతి ప్రదాతలుగా చూస్తుందన్నారు.ఈ రోజును ముగింపుగా కాకుండా, కొత్త అవకాశాల నాందిగా నిలవాలని ఆకాంక్షించారు. వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ బెల్లం కొండ రాజశేఖర్ కాన్వగేషన్ పొందిన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విశ్వవిద్యాలయ ప్రగతిని , పని చేస్తున్న వారికి ఉన్న అంకితభావాన్ని , ముందున్న లక్ష్యాలను తెలిపారు.
ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, యోగి వేమన యూనివర్సిటీ డీన్లు ఆచార్య ఏజి దాము, ఆచార్య రమాదేవి, ఆచార్య కె. గంగయ్య, ఆచార్య వై సుబ్బరాయుడు, పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునెడ్డి, ఆచార్య చంద్రమతి శంకర్, ఆచార్య నాగరాజు,
డాక్టర్ మాదక్క, డాక్టర్ ప్రమోద, ముబీనా బేగం, వెంకటలక్ష్మి, బంగారు పతక దాతలు, వారి కుటుంబ సభ్యులు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కే ఎస్ వి కృష్ణారావు, ప్రిన్సిపాల్ లు, వివిధ శాఖల ప్రొఫెసర్లు, కాన్వకేషన్ కమిటీల ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులను కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు

**సమస్యలను పరిష్కరిస్తాం- రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా**

ఒంటిమిట్ట మార్చి 13(మనం న్యూస్): శుక్రవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశానంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయము లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అంతకుమునుపు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు కలిసి పలు సమస్యల గురించి మంత్రికి వివరించడం జరిగింది. ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా ఒంటిమిట్ట మండలంలో ప్రజలకు నాయకులకు ఇచ్చిన వాగ్దానాలను మేరకు ఆయా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తూనే ఉన్నానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు టిడిపి రాష్ట్ర వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గాదే శివకుమార్ ,డాక్టర్ శ్రీధర్, ఒంటిమిట్ట గ్రామపంచాయతీ యువ నాయకుడు మఠంరాజు కూడా పాల్గొనడం జరిగింది.

## నేడు మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం

చిట్వేలి మార్చ్ 13 మనం న్యూస్ ప్రతినిధి: రెండోవ శనివారం సందర్భంగా 14వ తేదీ 220 కేవీ బ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్లో బస్ బార్ మార్పు చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ జీవి చలపతి తెలిపారు. కొన్ని మరమత్తులు కారణంగా రాజంపేట టౌన్, రాజంపేట, నందలూరు, పెనగలూరు చిట్వేలీ మరియు ఓబులవారీపల్లి మండలాలలోనీ అన్ని 33 కేవి సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 8.గంటల నుండి సాయంత్రం 5.గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు, ప్రజలు విద్యుత్ శాఖ సంస్థకు సహకరించాలని వారు కోరారు. అదేవిధంగా వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు శనివారం ఉదయం 02.00 గంటల నుంచి 08.00 గంటల వరకు త్రీఫేస్ సప్లై ఇవ్వడం జరుగుతుందని గృహ, వినియోగదారులు తాగునీటికి, ఇంటి అవసరాల కొరకు నీటిని నింపుకోవాల్సిందిగా ప్రజలను విద్యుత్ శాఖ అధికారి జీవి చలపతి కోరారు.

# బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలి

**మార్చి 16 నుండి భక్తులకు అన్నప్రసాదం వితరణ ప్రారంభం- టీటీడీ జేఈవో వి.వీరబ్రహ్మం**

ఒంటిమిట్ట మార్చి 13(మనం న్యూస్)
ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఒంటిమిట్టలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్చి 16 నుండి నిత్య అన్నప్రసాదం వితరణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీటీడీలోని అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నిత్య అన్నప్రసాద భవనాన్ని మార్చి 16న ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి ఆలయ నాలుగు మాడ వీధులు, నిత్య అన్నప్రసాద భవనం, శ్రీ సీతారాముల కల్యాణ వేదికలను పరిశీలించి పలు సూచనలు చేశారు. తదుపరి టీటీడీ మరియు జిల్లా అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ టి.వి.సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు శివప్రసాద్, సెల్వం, డీఈ (ఎలక్ట్రికల్) రవి శంకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



# బాలికలకు సురక్షితంగా హెచ్.పి.వి వ్యాక్సిన్ వేసిన వైద్యులు





చిట్వేలీ మార్చ్ 13 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు సురక్షితమైన హెచ్.పి.వి టీకాను వైద్యులు డాక్టర్ శివ ప్రసాద్ గౌడ్, డాక్టర్ సాల్మ పర్యవేక్షణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం చిట్వేలీ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్.పి.వి టీకాలను 14 సంవత్సరాల బాలికలకు వారి తల్లి తండ్రుల సమక్షంలో విల్లింగ్ సర్టిఫికెట్ తీసుకొని బాలికలకు హెచ్.పి.వి టీకాలను వేశారు. శుక్రవారం నుండి ప్రారంభమై ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం12 వరకు ఈ టీకాలను వైద్య ఆరోగ్య కేంద్రంలోనే ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో స్టాఫ్ నర్స్ చేత వేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ టీకాల ద్వారా బాలికలకు సర్వేకల్ క్యాన్సర్ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చని ఈ టీకా బయట వేపించుకుంటే 10,000 వేల నుండి 20,000 వేల వరకు ధర తీసుకుంటారని బాలికల తల్లి తండ్రులకు డాక్టర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు శివప్రసాద్ గౌడ్, షేక్ సల్మా, స్టాఫ్ నర్స్ లు, రజని, తెజోవతి, ఎంపీ.హెచ్.ఈ.ఓ విజయకుమార్, ధనలక్ష్మి, పి.హెచ్.ఎన్ విజయకుమారి, హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ బాషా, ఫోర్మేసిస్ట్ సుమలత, ఎం.ఎల్.హెచ్.పి కల్పన, సాయిలీల, రుఖియా బాను, ఏఎన్ఎం కృష్ణవేణి, గౌరీ, ఆశలు, బాలికల తల్లితండ్రులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.


## గవర్నర్ చేతుల మీదుగా స్వర్ణ పథకాన్ని అందుకున్న మండల విద్యార్థిని

సరస్వతీ పుత్రిక రాజుల స్వప్నకుమారి



ముద్దనూరు, మార్చి,13,(మనం న్యూస్): మండల పరిధిలోని రాజుల గురువాయి పల్లె గ్రామానికి చెందిన రాజుల స్వప్నకుమారి శ్రీ యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో 2022-2024 సంవత్సరంలో విద్యనభ్యసించి గోల్డ్ మెడల్ సాధించి విశ్వవిద్యాలయం శుక్రవారం అందిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం అందుకుంది. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి తల్లిదండ్రుల సహకారం, భర్త కుటుంబ సభ్యుల సహకారంతో మండలంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మ్యాథమెటిక్స్ అభ్యసించి, కుటుంబ సభ్యుల ప్రోత్సాలంతో ఎక్కడ వెనకడుగు వేయకుండా విశ్వవిద్యాలయంలో తన ప్రతిభను చాటి మెరుగైన ఫలితాలు సాధిస్తూ గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణమని అన్నారు. మండలంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల చైర్మన్ శ్రీను మాట్లాడుతూ మా కళాశాలలో విద్యనభ్యసించిన బంగారు తల్లి స్వప్న కుమారి విశ్వవిద్యాలయం స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర గవర్నర్ గారి చేతుల మీదుగా మెడల్ అందుకోవడం మా కళాశాల కీర్తిని శిఖరాగ్రహణ నిలిపిందని, పట్టుదల క్రమశిక్షణ, ఏకాగ్రతతో విద్యను అభ్యసిస్తే ఎలాంటి లక్ష్యాలను అయినా చేరుకోవచ్చునని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలను అందుకోవాలని కళాశాల సిబ్బంది, మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## అన్నదాత సుఖీభవ - పి యం కిసాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు మార్చి 13 మనం న్యూస్: ప్రొద్దుటూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు అన్నదాత సుఖీభవ - పి యం కిసాన్ 2025-26 మూడవ విడత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గారు,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి 10,326 మంది లబ్ధిదారులకు 6.06 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పరిషత్ C.E.O & ప్రొద్దుటూరు ప్రత్యేక అధికారి ఓబులమ్మ, కడప జిల్లా DCO & ప్రొద్దుటూరు మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, ఝాఝా రామాంజనేయులు, అగ్రికల్చర్ AD అనిత, AO లు వరహరి, రామకృష్ణారెడ్డి, MPDO సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, రాజుపాలెం మండలం,ప్రొద్దుటూరు మండలానికి చెందిన రైతులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ముద్దనూరు,మార్చి,13,(మనం న్యూస్): మండలంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ తీగల మరమ్మత్తులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండల రైతులు, ప్రజలు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## బజరంగ్ దళ్ సప్తహిక్ మిలన్ కొరకు విశ్వహిందూ పరిషత్ ప్రజల ఆహ్వానం




పుల్లంపేటమార్చి13(మనం న్యూస్): మండల పరిధిలోని శ్రీ పర్వత వర్ధిని దేవి శ్రీ శాంత లింగేశ్వర స్వాముల వారి ఆలయంలో 14 3 2006 శనివారం సాయంత్రం 7 గంటలకు బజరంగ్దళ్ సప్తహిక్ మిలన్ కార్యక్రమం కొరకు మండల ప్రజలను ఆహ్వానిస్తున్నట్లు పుల్లంపేట మండలం విశ్వహిందూ పరిషత్ వారు శుక్రవారం తెలిపారు ఈ కార్యక్రమం భాగాలలో మన హిందూ ధర్మాన్ని రక్షించుకోవడానికి యువతలో దేశభక్తిని ఐక్యతను పెంపొందించుకోవడానికి ప్రతి శనివారము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ ఆధ్యాత్మిక ధార్మిక శక్తివంతమైన ఓంకారం,


ఏకాత్మకత మంత్రం ,విజయ మహా మంత్రం, సామూహిక హనుమాన్ చాలీసా పటనం దేశభక్తి గీత్ శారీరక మానసిక వికాస కార్యక్రమాలు ధార్మిక అంశాలు ,సంఘటిత ప్రార్థన ,శాంతి మంత్రం ,జయ ఘోష ధర్మరక్షణ కోసం జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత


ప్రొద్దుటూరు మార్చి 13 మనం న్యూస్: కడప యోగివేమన విశ్వవిద్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఎంఏ గోల్డ్ మెడల్ అందుకున్న ప్రొద్దుటూరు నియోజకవర్గం గోపవరం గ్రామ పంచాయతీ కాలువకట్టకు సంబంధించిన సువర్ణకి బహుమతిగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, యువనాయకుడు బచ్చల ప్రతాప్.








# అన్నదాత సుఖీభవ మూడో విడత కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు




రైల్వేకోడూరు, మార్చి 13, మనం న్యూస్ : రైల్వే కోడూరు పట్టణం ఎంపీడీవో ఆఫీస్ నందు అన్నదాతలకు ఆర్థిక భరోసా కల్పించే అన్నదాత సుఖీభవ మూడవ విడత పంపిణీ కార్యక్రమం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. రైతుల ఖాతాల్లోకి నిధులు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఐఏఎస్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కాయగూరలను స్టాల్స్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం కిసాన్ యోజన మరియు అన్నదాత సుఖీభవ పథకాల కింద ప్రభుత్వం లబ్ధిదారులైన రైతులకు నిధులు జమ చేయడం జరిగింది. ఈ పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోం దన్నారు. రైతులకు సహాయం చేసే పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు మరియు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహించిన ముక్కా రూపానంద రెడ్డి



రైల్వే కోడూరు,మార్చి 14, మనం న్యూస్

ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా టీడీపీ నియోజకవర్గ బాధ్యులు, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం విజయవంతం గా నిర్వహించబడింది. ప్రజా దర్బార్ కార్యక్రమంలో స్వయంగా వినతులు స్వీకరించి ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి ముక్కా రూపానంద రెడ్డి దిశా నిర్దేశం చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసే అవకాశం పొందారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను ముక్కా రూపానంద రెడ్డి స్వయంగా స్వీకరించి, వాటిని శ్రద్ధగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశాలపై వెంటనే స్పందించి పరిష్కార మార్గాలను చూపించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం దగ్గరగా ఉండేలా, వారి సమస్యలు తక్షణమే పరిష్కారమయ్యేలా ప్రజా దర్బార్ కార్యక్రమం ఉపయోగపడుతుందని .. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థి దశ కీలకమైనది





చిట్వేలి మార్చ్13 మనం న్యూస్ ప్రతినిధి: పి.ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలీ నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా చిట్వేలి సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ రావడం జరిగింది. మొదటగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల అర్పించి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి చాలా కీలకమైనదని ఉన్నత లక్ష్యంతో జీవితంలో పైకి రావాలని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే రాబోవు 10వ తరగతి పరీక్షలు అందరూ బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పిల్లలను ఆశీర్వదించారు. చిట్వేలి మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను విద్యార్థులందరూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను అనుసరించి ఒక ప్రణాళికా బద్ధంగా చదువుకొని ఉన్నారు కాబట్టి విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు ర్యాంకులు, పర్సంటేజీల గురించి పదే పదే గుర్తు చేయకుండా, పిల్లలను ప్రోత్సహించాలని, చదువును కెరీర్‌కు తొలిమెట్టుగా గ్రహించేలా చూడాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలను

చిట్వేలీ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్



సవాలుగా స్వీకరించి, భయం వీడి చదవాలని, విద్యార్థులు ఒత్తిడి గురికాకూడదని తెలిపారు. రాబోవు 10వ తరగతి విద్యార్థులు పరీక్షలన్నీ బాగా రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణతా సాధించేలా కృషి చేయాలని తెలిపారు. సరస్వతి దేవి పూజానంతరం విద్యార్థులకు 10వ తరగతి హాల్ టికెట్లు అందజేయడం జరిగింది. అలాగే విద్యార్థులచే అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు డ్రామాలు చూపరులను ఎంతగానో ఆకర్షించినవి. ఈ విద్యాసంస్థరంలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఒక్కో తరగతి నుంచి ఇద్దరు బాలబాలికలకు చదువులలో, క్రమశిక్షణలో, హాజరులో బాగా ఉన్న విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ :2025-26 అవార్డు అందించడం జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు రూపొందించిన ప్రాజెక్టులు జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఎంపికవడమే కాకుండా అవార్డులు గెలుచుకునేలా కృషి చేసినందుకు అందరికీ చిరు సత్కారం చేయడం జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరం స్కూలుకు వస్తువులు డొనేట్ చేసిన భాస్కర్ రెడ్డి, సోఫియా, గీతా రాణి, మహమ్మద్ రఫీ, రాష్ట్రస్థాయిలో పాఠశాలకు అవార్డు తీసుకుని వచ్చిన ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్ కు సంబంధించిన ఇన్స్ట్రక్టర్ రఫీ కి, స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో మరియు సేవలకు గాను చినబాబు వంటి ఉపాధ్యాయులకు మెమెంటో తో సత్కరించడం జరిగింది.అలాగే జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జానీ బుక్ షాప్ అధినేత జనార్దన్ రావు విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ జయలలిత, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, సోఫియా, కళావతి, సుహాసిని, సునీత కుమారి, నవీన్ కుమార్, అనూష ఈశ్వర్ రాజు చెన్నయ్య వెంకటరమణ, తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.